రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2023 డిసెంబర్ నుంచి ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగుతోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన నిజామాబాద్ నగరంలోని భూమా రెడ్డి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ మరియు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి.. తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతుల సంక్షేమానికి రైతు భరోసా, మహిళలు, కుటుంబాలకు అండగా కళ్యాణ లక్ష్మి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్నబియ్యం, వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు. గత పదేళ్ల కాలంలో కొత్త రేషన్ కార్డుల జారీపై తగిన దృష్టి పెట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టిందని భూపతి రెడ్డి అన్నారు. తాజాగా డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం తీసుకువస్తున్నామని తెలిపారు. స్మార్ట్ కార్డుల వల్ల లబ్ధిదారులకు రేషన్ పొందడంలో మరింత సౌలభ్యం కలుగుతుందని, ఎక్కడి నుంచి అయినా స్మార్ట్ కార్డు ద్వారా రేషన్ తీసుకునే అవకాశం ఉండటం వల్ల వలసలు, ఇతర ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు కూడా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. సాంకేతికతను వినియోగించడం ద్వారా నకిలీ కార్డులు, అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం అందించే దిశగా చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల ఆహార భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సంక్షేమం అనేది కేవలం ప్రకటనల్లో కాకుండా ప్రజల జీవితాల్లో కనిపించేలా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం ద్వారా ప్రజాపాలనలో మరో కీలక ముందడుగు పడిందన్నారు. సాంకేతికత ఆధారిత పాలన ద్వారా ప్రభుత్వ సేవలను మరింత సరళంగా, పారదర్శకంగా ప్రజలకు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 2047 నాటికి రైజింగ్ తెలంగాణగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని భూపతి రెడ్డి అన్నారు. సంక్షేమంతో పాటు మౌలిక వసతులు, వ్యవసాయం, విద్య, ఉపాధి, ప్రజా సేవల రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల కోసం ఎవరు పనిచేస్తున్నారు? ఎవరు ప్రజల పక్షాన నిలుస్తున్నారు? అనే విషయాన్ని ప్రజలు ఆలోచించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వానికే ప్రజల మద్దతు ఉంటుందని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రజలకు ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం దిశగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ సాయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ కంఠమహేశ్వర కాలనీలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుక

**జెండా ఆవిష్కరించిన కాలనీ అధ్యక్షులు నోముల సత్తిరెడ్డి**



**చౌటుప్పల్ విశాల భారతి:** పట్టణ కేంద్రంలోని శ్రీ కంఠమహేశ్వర కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ మల్లేష్ ఆధ్వర్యంలో ఆ కాలనీ పార్కు స్థలంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ కంఠమహేశ్వర కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు నోముల సత్తిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి కాలనీవాసులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈరోజు మనం మన దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత సంతోషంగా, గర్వంగా జరుపుకుంటున్నాము అంటే 1947వ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన మన దేశం బ్రిటిష్ వారి బానిస సంకెళ్ల నుండి విముక్తి పొందినందు వల్లనే అని ఆయన తెలిపారు.ఈ స్వేచ్ఛ మనకు ఊరికే రాలేదు. ఎంతో మంది వీరులు తమ ప్రాణాలను అర్పించారని,మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి ఎదురులేని ధీరుల పోరాట ఫలితమే నేడు మనం పీల్చుకుంటున్న స్వేచ్ఛా వాయువులు అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కాలనీవాసులకు మిఠాయిలు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కంఠమహేశ్వర కాలనీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఐతగోని వెంకటేష్ గౌడ్, సహాయ కార్యదర్శి కడమంచి రాయికల్, ఐలాపురం కిష్టయ్య,మార్గం శివ కృష్ణ యాదవ్,ఆడేపు బిక్షపతి,సత్య వర్ధన్ రెడ్డి, మారగోని శివ,చరణ్, నరసింహ, యశ్వంత్ రెడ్డి, శ్రీకాంత్,రాంప్రసాద్,రాము,వంశీ,,వెంకటరెడ్డి,వినయ్ అభి,లింగారెడ్డి,శీను,అభిరామ్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులపై ప్రధాని ఫోటో లేకపోవడంపై నిరసన

- కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు స్పష్టంగా తెలపాలి
- దూడల బిక్షం గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**చౌటుప్పల్,విశాల భారతి:** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ మరియు ఇతర సంక్షేమ పథకాల సమాచారం రేషన్ కార్డులపై స్పష్టంగా ఉండాలని కోరుతూ శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలో బిజెపి నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఫోటో రేషన్ కార్డులపై లేకపోవడాన్ని వారు అభ్యంతరంగా వ్యక్తం చేశారు. కేంద్రం అందిస్తున్న సహాయం ప్రజలకు పూర్తిగా తెలియాలనే ఉద్దేశంతో కార్డులపై ప్రధాని ఫోటోను ముద్రించాలని డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల భిక్షం గౌడ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాల వల్ల లక్షలాది కుటుంబాలకు లబ్ధి జరుగుతోందని, ఆ వాస్తవాలను ప్రజలకు చేరవేయడంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరుతో విడుదలైన ప్రకటన పత్రాలను కూడా నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా ధ్వంసం చేసి నిరసన తెలిపారు.కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు ప్రతి లబ్ధిదారుడికి సరిగ్గా అందేలా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, ఐలయ్య యాదవ్, సీనియర్ నాయకులు రమణ, గోని శంకరయ్య, ముత్యాల భూపాల్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బాతరాజు సత్యం, ఊడుగు వెంకటేశం గౌడ్, కాసుల వెంకటేశం, దిండు భాస్కర్, ఉప్పు ఆంజనేయులు, బడుగు కృష్ణ, వరగంటి భాను ప్రకాష్, వంగాల రమాకాంత్, ఉష్కాగుల నాగరాజు, పర్ని అంజిరెడ్డి, చింతకింది సంపత్, బాతరాజు ప్రవీణ్, కానుగు శేఖర్, దండం సత్తిరెడ్డి, చెన్నగొని శివప్రసాద్, బత్తిని దాస్, కాసోజు గోపి, కడారి శ్రీను, కోయిలగూడెం రవిచంద్ర తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే నేడు ఈ స్వేచ్ఛ
- కడారి కల్పన ఐలయ్య యాదవ్ బిజెపి పట్టణ అధ్యక్షులు



**చౌటుప్పల్,విశాల భారతి:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను చౌటుప్పల్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నాం. వారి ఆశయాలను సజీవంగా ఉంచుతూ దేశ సేవలో ప్రతి ఒక్కరం భాగస్వాములం కావాలి" అని పిలుపునిచ్చారు.దేశభక్తి గీతాలతో, నినాదాలతో కార్యాలయ ప్రాంగణం జాతీయ జెండా రంగులతో కళకళలాడింది. చివరగా తీపి పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్, జిల్లా నాయకులు రమణ, గోని శంకరయ్య, సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కాసుల వెంకటేశం, ఉడుగు వెంకటేశం గౌడ్, వనం ధనంజయ, వంగాల రమాకాంత్, గుండెబోయిన వేణు, పర్నే అంజిరెడ్డి, బాతరాజు సంజీవ, వరగంటి భానుప్రకాష్, పిల్ల శంకరయ్య, బడుగు కృష్ణ, ఊదరి లింగస్వామి, భూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, దండం సత్తిరెడ్డి, చింతకింది సంపత్, పోలపల్లి భాస్కర్, కడారి శ్రీను, కోయిలగూడెం రవిచంద్ర, భారత రాజు, శివ శంకర్ తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకిరెడ్డిగూడెంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకావిష్కరణ, గ్రామసభతో సంబరాలు
- జెండాను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్



**చౌటుప్పల్,విశాల భారతి:**

మండలం అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో 80వ స్వాతంత్ర దినోత్సవం అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు.గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్,ప్రాథమిక ఉన్నత పాఠశాల,మహిళా సంఘం భవనం,మైనార్టీ స్కూల్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థుల దేశభక్తి గీతాలు, ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి.జెండా కార్యక్రమాల అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, తాగునీరు, పారిశుధ్యం తదితర అంశాలపై చర్చించారు. అనంతరం సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ ప్రసంగిస్తూ ,మనం మన దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత సంతోషంగా, గర్వంగా జరుపుకుంటున్నాము.1947వ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన మన దేశం బ్రిటిష్ వారి బానిస సంకెళ్ల నుండి విముక్తి పొందిందని,ఈ స్వేచ్ఛ మనకు ఊరికే రాలేదు. ఎంతో మంది వీరులు తమ ప్రాణాలను అర్పించారు. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి ఎదుగులేని ధీరుల పోరాట ఫలితమే నేడు మనం పీల్చుకుంటున్న స్వేచ్ఛా వాయువులు పీల్చేకుంటున్నారని సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వలందాస్ మహేష్ గౌడ్, పాలకవర్గ సభ్యులు శ్రీమతి బత్తుల అనుష మహేష్ గౌడ్,పాలెం వెంకటేశం గౌడ్,ముద్దం లింగస్వామి గౌడ్,దొడ్ల అండాలు శెట్టయ్య గౌడ్,దండుగల వెంకటేశం, శ్రీమతి రాపోలు రేణుక మల్లేశం,బొమ్మను స్వామి గౌడ్ పాల్గొన్నారు.గ్రామపంచాయతీ కార్యదర్శి గంగాపురం పాండుగౌడ్, మాజీ సర్పంచ్ సుర్వి సత్తయ్య గౌడ్, యాట శంకరయ్య, భీమగొని మల్లేశం గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్,పర్ని శ్రీనివాస్ రెడ్డి తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు

**నిజామాబాద్, విశాలభారతి:**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మీదట, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని నివేదిస్తూ, ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, డెయిరీ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, సమగ్ర శిక్ష అభియాన్ తదితర శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను సందర్శించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి, ఆర్టీసీ, విద్యుత్, పౌర సరఫరాలు, హౌసింగ్ తదితర శాఖల శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కంజర రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, విశ్వ వికాస్ హైస్కూల్, నవీపేట్ బాలికల జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు, టైం స్కూల్ చిన్నారులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి పి.సుదర్శన్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్.భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ట్రైనీ కలెక్టర్ సురేష్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంచెలంచెలుగా ఎదుగుతున్న డ్రగ్స్ ఇన్స్ పెక్టర్

**విశాలభారతి, ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా వేల్పూరు మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన జంగం అశ్విన్ కుమార్, ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. వృత్తినే దైవంగా బావించి, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ఉన్నత అధికారులచేత ఎన్నో అవార్డులు రివార్డులు పొందారు. అంతేకాకుండా రాజన్న సిరిసిల్లా జిల్లాలో గతంలో పని చేసిన కాలంలో అప్పటి కలెక్టర్ అప్పటి ఐటీ, మునిసిఫల్ శాఖ మంత్రిచే ఉత్తమ డ్రగ్ ఇన్స్పెక్టర్ అవార్డు అందుకున్నారు. ఇది ఇలా ఉండగా తన తోటి ఔషద నియంత్రణ అధికారుల సమస్యలను ఎప్పటి కప్పుడు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కానికి చొరవ చూపారు. కాగా డ్రగ్ ఇన్సపెక్టర్స్ సంక్షేమ సంఘం ఇండియా, తెలంగాణ యూనిట్ కి కోశాధిగా ఇటివల జరిగిన ఎన్నికలలో అశ్విన్ కుమార్, ఏకగ్రీవంగా ఎన్నికైనారు. తమ గ్రామవాసి అయిన అశ్విన్ కుమార్ తెలంగాణ ఔషద నియంత్రణ అధికారుల సంక్షేమ సంసం కోగాధికారిగా ఎన్నిక కావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన గుర్రపు ఏకాంబరం



**గూడూరు, విశాలభారతి:** గూడూరు మండల కేంద్రంలోని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ టియుడబ్ల్యూజే(ఐజేయు) గూడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల పత్రికా విలేకరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా జెండా ఆవిష్కరణ

**విశాల భారతి గూడూరు :** మహబూబాద్ జిల్లా గూడూరు మండలంలోనీ పలు ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు 80 స్వతంత్ర దినోత్సవన్నీ పురస్కరించుకొని ఎంతో వైభవంగా జెండాను ఆవిష్కరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పలు ప్రభుత్వ అధికారులు స్వతంత్రం సమరంలో పాల్గొన్నటువంటి అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ జాతి ఒక సమైక్యతను కాపాడాలని పలు కార్యాలయాల్లో అధికారులు మాట్లాడడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో అధికారులు కార్యాలయాల సిబ్బంది ప్రజలు నాయకులు విద్యార్థులు యువకులు పాల్గొనడం జరిగింది

## జనగామ జిల్లా కోర్టులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జనగామ జిల్లా విశాల భారతి :** జనగామ జిల్లా కోర్టు ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీమతి ప్రతిమ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండా దయాకర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు ప్రసాద్ రావు, జాన్ రెడ్డి, ఏ. బిక్షపతి, చ. బిక్షపతి, కె. శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## చిట్యాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చిట్యాల,విశాల భారతి:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం చిట్యాలలో టీయుడబ్ల్యూజె హెచ్143 జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీ కనక దుర్గ అమ్మవారి దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో యూనియన్ చిట్యాల మండల అధ్యక్షులు రేగొండ వేణుమాధవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అందరూ జాతీయ గీతాన్ని ఆలపించారు. పాల్గొన్న వారికి చాక్లెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రేగొండ వేణుమాధవ్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. వారి పోరాట ఫలితంగానే నేడు మనం స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు అందజేశారు.ఈ వేడుకల్లో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స్ శ్రీనివాస్, టీఈఎంజెయు నియోజకవర్గ అధ్యక్షులు కొల్లోజు శ్రీకాంత్, జిల్లా నాయకుడు జిట్ట నరేష్, యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నోజు చంద్రశేఖర్, మాజీ అధ్యక్షుడు కారంపూరి మధు, గుండ్లపల్లి వెంకన్న, దేశగోని సాయి కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ప్రత్యేక అతిథులుగా టీయుడబ్ల్యూజె (ఐజెయు ) జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ళ భయ్యన్న, మండల ప్రధాన కార్యదర్శి పోకల కరుణాకర్, జిట్ట మల్లేష్, అమరోజు వెంకన్న తదితరులు హాజరై జాతీయ జెండాకు నివాళులర్పించారు.దేశభక్తి నినాదాలతో, ఉత్సాహంగా సాగిన ఈ కార్యక్రమం స్థానికుల ఆకట్టుకుంది.

## బెస్ట్ ఎంప్లాయిస్2026గా దేవరుప్పుల పోలీస్ కానిస్టేబుల్స్




**దేవరుప్పుల విశాల భారతి :** దేవరప్పుల స్థానిక పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్స్ యాకేష్, దామోదర్ లు పోలీస్ శాఖలో బెస్ట్ ఎంప్లాయిస్ 2026గా ఎంపికయ్యారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తూ అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నందుకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు సిబ్బంది యాకేష్, దామోదర్ లకు హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సేవలో మరింత అంకితభావంతో పనిచేస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## మందుల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుక

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆ సంఘం అధ్యక్షుడు సరికొండ సారయ్య**



**చౌటుప్పల్ విశాల భారతి:** పట్టణ కేంద్రంలోని 80వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని పట్టణ మల్లికార్జున నగర్ లోని మందుల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మందుల కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సరికొండ సారయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి చౌటుప్పల్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,బ్రిటిష్ వారి సుదీర్ఘ పాలన నుండి 1947 ఆగస్టు 15న భారతదేశం విముక్తి పొందిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, దేశభక్తిని పెంపొందించడం మరియు ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం. దేశం కోసం ప్రాణాలర్పించిన ఎంతోమంది మహానుభావులు మరియు స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను గుర్తుచేశారు.ప్రజల్లో జాతీయ భావాన్ని, దేశం పట్ల ప్రేమను మరియు బాధ్యతను పెంపొందించాలని,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మరియు సార్వభౌమత్వాన్ని చాటే రాజ్యాంగ విలువలను గౌరవించడం.దేశ పురోభివృద్ధికి, ఐక్యతకు మరియు దేశాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దడానికి ప్రతిజ్ఞ చేయలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందుల కుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు సరికొండ సమ్మయ్య, ఉపాధ్యక్షులు వంటిది రాజు, సరికొండ సాయి కుమార్, ప్రధాన కార్యదర్శి పిన్నపురాళ్ల వెంకన్న, కోశాధికారి చెన్న బత్తుల సారయ్య, కార్యవర్గ సభ్యులు గుట్ట స్వామి,మోహన్,సాయి,రమేష్,వెంకన్న,నరసింహ,చిన్న,సురేష్,చింటు,శ్రీకాంత్,సయ్యద్,మల్లేష్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో ఇక జాప్యం వద్దు

- భూసేకరణను వేగవంతం చేసి కాలువల పనులు పూర్తి చేయాలి
- ఈ నెలాఖరులోగా ఎత్తిపోతల ద్వారా నీటిని విడుదల చేసేలా చర్యలు
- వచ్చే ఏడాది జూన్ నాటికి మూడు లక్షల ఎకరాలకు సాగునీరు
- మారెళ్లపాడు ఎత్తిపోతల పనులను వేగవంతం చేయాలి*
- రైతులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తాం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు :



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, విశాల భారతి :**

సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో ఇకపై ఎలాంటి జాప్యం లేకుండా భూసేకరణను వేగవంతం చేసి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం అశ్వాపురం మండలం బిజీ కొత్తూరు వద్ద సీతారామ ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్‌ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటరీ కాలువలకు సంబంధించిన భూసేకరణ, పైప్‌లైన్ పనులు, ఇతర నిర్మాణ పనుల పురోగతిని ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతారామ పంపును ఆన్ చేసి నీటిని దిగువకు విడుదల చేశారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని, సేకరించిన భూములను రైతులు వెంటనే సంబంధిత అధికారులకు అప్పగించేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. భూములు అప్పగించిన వెంటనే రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో భూసేకరణకు అవసరమైన నష్టపరిహారాన్ని చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రాజెక్టు నిర్మాణానికి రైతులు సహకరించాలని కోరారు. పైప్‌లైన్ ఏర్పాటు చేసిన భూముల్లో పనులు పూర్తయిన అనంతరం రైతులు భూమి పైభాగంలో తిరిగి వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. రైతులకు అవసరమైన నష్టపరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. కొంతమంది రైతుల కారణంగా పెద్ద సంఖ్యలో రైతులకు ప్రయోజనం చేకూర్చే ప్రాజెక్టు పనులు నిలిచిపోకూడదని అన్నారు. ఎక్కువ మంది రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా సాగునీటి ప్రాజెక్టు పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయడం ద్వారా సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. నాగార్జునసాగర్ ఆయకట్టుకు అదనంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా కొత్తగా సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా వేలాది మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని, ప్రాజెక్టు ప్రయోజనాలను రైతులకు అందించేందుకు భూసేకరణను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు సమన్వయంతో పనిచేసి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ నెలాఖరులోగా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి నీటిని విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మంత్రి తెలిపారు. ఇప్పటికే కొంత ఆలస్యం జరిగిందని, ఇకపై ఒక్కరోజు కూడా జాప్యం లేకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరిలో ప్రవాహం ఉన్నప్పుడే నీటిని ఎత్తిపోసుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పైప్‌లైన్ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే సమయంలో సీతారామ ప్రాజెక్టు నీరు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తుమ్మల చెరువు నిండడం ద్వారా సాగునీటి ప్రయోజనాలతో పాటు పర్యాటక అభివృద్ధికి కూడా అవకాశం ఏర్పడుతుందన్నారు. బూర్గంపాడు మండలంలో సుమారు 25 వేల ఎకరాలకు సాగునీరు అందించి సుభిక్షంగా పంటలు పండించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆగస్టు నుంచే ఆరుతడి పంటలకు నీరు అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. పనులు ఇంకా పూర్తి కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, భూసేకరణతో పాటు నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు అవసరమైన నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని రైతులకు వివరించారు. భూసేకరణను వేగవంతం చేసేందుకు రైతులు సహకరించాలని కోరారు. ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి రైతులే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించాలని రైతులతో మంత్రి అన్నారు. రైతులకు నష్టం కలగకుండా నష్టపరిహారం చెల్లిస్తూ భూసేకరణను పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి సాగునీటిని అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** 80వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాను గౌరవం వందనం చేశారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహనీయులను స్మరించుకొని ఆ మహనీయుల బాటలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తు వెంకటరమణారెడ్డి, రమేష్ గౌడ్ చీరాల రమేష్,కృపేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాటేధాన్, మైలర్‌దేవ్‌పల్లి డివిజన్లలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రాజేంద్రనగర్, విశాల భారతి :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జీహెచ్ఎంసీ కాటేధాన్, మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ల పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్, కాటేధాన్, శ్రీరాంనగర్, లక్ష్మీగూడ, ఆనంద్‌నగర్ ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జీహెచ్ఎంసీ మాజీ ఉమ్మడి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో ఆడీకే జనార్ధన్, పాండు యాదవ్, బుచ్చిరెడ్డి, తలారి చిన్న, ఎల్‌వీ రెడ్డి, నర్సిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్, శ్రీకాంత్ రెడ్డి, ఎండీ మజార్, అంజమ్మ, లక్ష్మీ, రాజేష్, చెన్నమ్మ, గోపాల్ నాయక్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**బోడుప్పల్ విశాల భారతి :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్లో వాడవాడలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బోడుప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి, పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మంద సంజీవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించారు. అదేవిధంగా టెలిఫోన్ కాలనీ వాసి సుప్రీత 12 కిలోమీటర్ల ఉలెన్ జాతీయ పతాకాన్ని తయారుచేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించారు. ఈ నేపథ్యంలో మంద సంజీవరెడ్డి సుప్రీతను ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం బోడుప్పల్ అంబేద్కర్ సర్కిల్, మున్సిపల్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ 80 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా కూడు, గూడు లేని నిరుపేదలు ఇంకా ఉన్నారని, రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిన కొన్ని వర్గాల ప్రజలు ఇంకా అభివృద్ధిలో వెనుకబడి పోతున్నారని, రాజకీయ, విద్య, వ్యాపార రంగాల్లో రోజురోజుకు అవినీతి పెరుగుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను మరింత కఠినంగా అమలు చేయాలని ఆయన అన్నారు.

## రెపరెపలాడిన జాతీయ జెండా

- మొయినాబాద్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో కార్మిక సంఘాలలో జాతీయ పతాకావిష్కరణ



**మొయినాబాద్, ఆగస్టు 15(విశాలభారతి):**

మొయినాబాద్ మున్సిపాలిటీ, మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, రైతు వేదికలు, గ్రామ పంచాయతీలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. దేశభక్తి నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పలు చోట్ల సందడి నెలకొంది. మొయినాబాద్ పోలీస్‌స్టేషన్, రెవెన్యూ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తదితర కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లోనూ విద్యార్థుల సమక్షంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ సోనియా దర్శన్, వైస్ చైర్మన్ గరుగు రాజు, పోలీస్ ఇన్‌స్పెక్టర్ వై. మల్లికార్జున్‌రెడ్డి, తహసీల్దార్ గౌతమ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఎంపీడీవో హారిక, డిప్యూటీ తహసీల్దార్ జంగయ్య, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, విద్యార్థులు పాల్గొన్నారు.భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం మొయినాబాద్ అధ్యక్షుడు ఏడుకొండలు, నూకరాజు, హరిబాబు, సీమన్, భ్రమయ్య, ప్రభాకర్‌తో పాటు సంఘం సభ్యులు, ప్రజలు వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.

## శ్రీనగర్ కాలనీలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**దేశభక్తి నినాదాలతో మార్మోగిన కాలనీ**



**అబ్దుల్లాపూర్ మెట్ , విశాల భారతి :**

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పెద్ద అంబర్‌పేట్ డివిజన్ పరిధిలోని పసుమాముల గ్రామం శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కాలనీ వాసులు, పెద్దలు,పిల్లలు కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని జాతీయ స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ జనరల్ సెక్రటరీ యాఖుబ్ పాషా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం యాఖుబ్ పాషా మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కాలనీ వాసులంతా కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు ఐక్యత, దేశభక్తికి ప్రతీకగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కాలనీ రిజిస్టర్డ్ బాడీ అధ్యక్షులు సీతారామయ్య, మాజీ అధ్యక్షులు జనార్ధన్, జాయింట్ సెక్రటరీ హెచ్‌డీఎఫ్‌సీ శ్రీనివాస్, కల్చరల్ సెక్రటరీ శ్రీకాంత్‌గౌడ్, ట్రెజరర్ అరవింద్, కమిటీ సభ్యులు పి.రామకృష్ణ, మాజీ జనరల్ సెక్రటరీ సంతోష్‌కుమార్‌గౌడ్, మాజీ ట్రెజరర్ హరీష్, కాలనీ పెద్దలు చిలం శెట్టి గణేష్, అచ్చయ్య, టీసీఎస్ శ్రీనివాస్, చారి, శ్రీకాంత్, కోటేశ్వర్‌రావు, రామకృష్ణ, శ్రీనివాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిభట్ల సర్కిల్–15లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సత్యనారాయణ రెడ్డి**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిభట్ల సర్కిల్-15 పరిధిలోని శనివారం రాగన్నగూడ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదిభట్ల సర్కిల్-15 డిప్యూటీ కమిషనర్ బి. సత్యనారాయణ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి ప్రజా సేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆదిభట్ల సర్కిల్ అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, ఫీల్డ్ సిబ్బంది ఇతర ఉద్యోగులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు దుస్తుల పంపిణీ



**మరిపెడ, విశాల భారతి:** ఎలమంచిలి తండాలోని అంగన్‌వాడీ కేంద్రం2లో చిన్నారులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ బద్రునాయక్ చిన్నారులకు దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, విద్యతోపాటు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల సంక్షేమానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని పేర్కొన్నారు.చిన్నారులకు దుస్తులు అందజేయడంపై అంగన్‌వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు సర్పంచ్ బద్రునాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా చార్యులకు ప్రశంసా పత్రం



**మరిపెడ, విశాల భారతి:** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బహుళ ప్రయోజన ఆరోగ్య పర్యవేక్షకుడిగా విధులు నిర్వహిస్తున్న ఎన్.సి.హెచ్.ఎస్.వి.ఎస్. చార్యులకు ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రం లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యుడు డాక్టర్ రాంచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్‌లు సంయుక్తంగా చార్యులకు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. వైద్య ఆరోగ్యశాఖలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలు, విధి నిర్వహణలో చూపుతున్న నిబద్ధతను గుర్తించి ఈ పురస్కారం అందజేశారు.చార్యులకు ఉత్తమ ఉద్యోగి గుర్తింపు రావడం పట్ల మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, ఆరోగ్య కేంద్రం సిబ్బంది అభినందనలు తెలిపారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో చార్యులు ఎల్లప్పుడూ ముందుంటారని డాక్టర్ రవి పేర్కొన్నారు. ఈ పురస్కారం మరిపెడ ఆరోగ్య కేంద్రానికి గర్వకారణమన్నారు.తన సేవలను గుర్తించి పురస్కారం అందించడం మరింత బాధ్యతను పెంచిందని చార్యులు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. చార్యులకు ఉత్తమ ఉద్యోగి పురస్కారం లభించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## భారీ జాతీయ పతాకంతో ర్యాలీ : సిఐ వినయ్ కుమార్



**విశాలభారతి, గూడూరు:** గూడూరు పట్టణం త్రివర్ణమయమైంది చేతిలో జెండాలు నోటదేశభక్తి గీతాలు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది ఈ ఈ సందర్భంగా సిఐ వినయ్ కుమార్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ యువత జాతి సమైక్యతను పెంపొందించడమే ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశమని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ ప్రసాదరావు ఎస్సైలు రమేష్ బాబు రాజకుమార్ కోటేశ్వరరావు సర్పంచ్ సునీత కొమ్మలునాయక్ విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## జాతీయ గీతాలాపన



**ముషీరాబాద్ విశాల భారతి:** 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామంతపూర్ లోని ఆయుష్ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పీజీ స్టూడెంట్ సాయి శ్రేయ నేతృతంలో విద్యార్థులు జాతీయ గీతాలాపనలు, మహనీయుల పోరాట స్క్రిప్ట్ ఎంతో ఆకట్టుకుంది.

## స్వాతంత్ర్య స్ఫూర్తిని కాపాడుకోవాలి

**మతం పేరుతో ప్రజలను విభజించే కుట్రలను తిప్పికొట్టాలి డాక్టర్ దిడ్డి సుధాకర్.**



**ముషీరాబాద్,విశాల భారతి:** భారతదేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బాగ్ లింగంపల్లి సూర్యనగర్ బస్తీలో బస్తీవాసుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత శాంతి, సంఘీభావ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దిడ్డి సుధాకర్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయినా, ప్రజలు ఇంకా తమ ప్రాథమిక సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి కొనసాగుతోందన్నారు. వర్షాల కోసం ప్రజలు దేవుడిని ప్రార్థించాల్సిన పరిస్థితి ఉండటం, శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశం సాధించిన పురోగతికి విరుద్ధంగా ఉందన్నారు.

## దేశభక్తి, సేవా స్ఫూర్తితో ఐఎఫ్‌హెచ్‌ఈలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**శంకర్ పల్లి, విశాల భారతి :** ఐసీఎఫ్ఏఐ ఉన్నత విద్యా సంస్థలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, సమానత్వం, సేవా స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. సంస్థ ఉపకులపతి డాక్టర్ ఎ. వినయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐసీఎఫ్ఏఐ సమూహం అధ్యక్షురాలు శ్రీమతి సోభారాణి యశస్వి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, ఐబీఎస్ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ వేణుగోపాల్ రావు, ప్రొఫెసర్ శైలజన్, ప్రొఫెసర్ మాధవి గరికపర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. సంస్థ ప్రాంగణం మొత్తం జాతీయ స్ఫూర్తితో సందడిగా మారింది. క్రీడా విభాగం ఆధ్వర్యంలో మహిళల కోసం నిర్వహించిన 'ఆజాదీ' క్రికెట్ మ్యాచ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రొఫెసర్ మాధవి గరికపర్తి, ప్రొఫెసర్ శ్వేతా సింగ్ మ్యాచ్‌ను ప్రారంభించారు. మహిళలకు క్రీడల్లో సమాన అవకాశాలు కల్పించడంతో పాటు ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తిని పెంపొందించాలనే సందేశాన్ని ఈ పోటీ చాటిచెప్పింది. అదేవిధంగా సంస్థ విద్యార్థులు పరిసర గ్రామాల్లోని గోపులారం ప్రభుత్వ పాఠశాల, గోపులారం పంచాయతీ కార్యాలయం, దొంతనపల్లి ప్రాథమిక పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి దేశభక్తి గీతాలు ఆలపించి, ఆటలు నిర్వహించి, స్వీట్లు, పుస్తక సామగ్రి, జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. గోపులారం పంచాయతీ కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విద్యార్థులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించడం విశేషంగా నిలిచింది. విద్యార్థుల సేవా కార్యక్రమాలను స్థానిక ప్రజలు అభినందించారు. విద్యతో పాటు సామాజిక బాధ్యత, మానవతా దృక్పథం, సేవా భావనను పెంపొందించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమాలు ఆదర్శంగా నిలిచాయి.

# హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ సత్యనారాయణ**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ( ఎస్ హెచ్ ఓ ) బి. సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డి. సునీల్ కుమార్, సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ బి. సత్యనారాయణ విధి నిర్వహణలో చూపిన ప్రతిభను గుర్తిస్తూ, మినిస్టర్ చేతుల మీదుగా రంగా రెడ్డి కలెక్టరేట్ లో కమాండేషన్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ముషీరాబాద్ విశాల భారతి:** పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ మరియు స్మారక సంస్థ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన కార్యక్రమానికి ట్రస్ట్ చైర్‌పర్సన్ శ్రీదేవి హాజరై జెండా వందనం చేశారు సంస్థ చైర్పర్సన్ శ్యామల్ రావు, జనరల్ సెక్రెటరీ బంగారు ప్రశాంత్, ట్రస్ట్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఆత్మీయ అతిథులుగా మేడి సత్యనారాయణ, పానుగంటి లక్ష్మణ్, మాన్యం శ్రీకాంత్, ఫణి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జెండా వందనం, దేశభక్తి గీతాలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఎస్ ఇ ఎస్ స్కూల్ విద్యార్థులు ఆలపించారు అనంతరం పాల్గొన్న వారికి మిఠాయిలు పంపిణీ చేశారు. పెద్దలు, చిన్నారులు, సంస్థ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా విజయవంతం చేశారు.

# మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మేడిపల్లి విశాల భారతి :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పన్నాల శ్రీనివాస్ రెడ్డి, రమేష్,బలరాం, జయందర్,కుమార్, వేణుగోపాల్ రెడ్డి, సోమయ్య, శ్రవణ్, శరత్, కపిల్, భరత్, సుధాకర్,అమీర్, యేసు,nnk దుర్గా, పరమేశ్వరి,శ్రీలత మరియు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద అంబర్ పేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ కమిషనర్ ఏ. సంపత్ కుమార్**

**అబ్దుల్లాపూర్ మెట్, విశాల భారతి :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాగోల్ సర్కిల్-11 కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్-11 డిప్యూటీ కమిషనర్ ఏ. సంపత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, పరిశుభ్రత, పారిశుధ్యం, పచ్చదనం పెంపునకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు. దేశ సమగ్ర అభివృద్ధికి ఐక్యత, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తి ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ కె. నరసింహులు, ఎం. మహేందర్, బి. కిరణ్ కుమార్, మధు, సాయి తేజ, సాయి కృష్ణ తో పాటు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం సిబ్బంది పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# బౌద్ధ నగర్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సికింద్రాబాద్, విశాల భారతి :** బౌద్ధనగర్, వారాసిగూడ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సుంకు రామ్‌చందర్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దేశభక్తి, ఐక్యత, ప్రజాసేవా స్ఫూర్తిని చాటుతూ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన సీనియర్ నాయకులు, ప్రముఖులు, కార్యకర్తలను ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

# బౌద్ధ నగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పాల్గొన్న నాయకులు, కాలనీవాసులు

**సికింద్రాబాద్, విశాల భారతి :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బౌద్ధ నగర్ లోని వైభవ్ ఇంపీరియల్ బ్యాంకెట్ హాల్ వద్ద మదర్లె శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం. ఈ కార్యక్రమంలో బౌద్ధ నగర్ కాలనీ వాసులు, ప్రముఖులు, స్నేహితులు,కార్యకర్తలు పాల్గొని దేశభక్తి ఉత్సాహంతో వేడుకలను జరుపుకున్నారు.



# పంటల మార్పిడి, వైవిధ్యంపై ప్రత్యేక దృష్టి

**వ్యవసాయ పరిశోధనల ప్రాధాన్యతలను సమీక్షిస్తున్నాం: అల్దాస్ జానయ్య**

**రాజేంద్రనగర్, విశాల భారతి :**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పరిపాలనా భవనంలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా భారతంలో జీవిస్తున్నామని అల్దాస్ జానయ్య అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశం వ్యవసాయం, నీటిపారుదల, పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. నేడు భారత్ ఇతర దేశాలకు ఆహార ధాన్యాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుందన్నారు. తెలంగాణ వరి ఉత్పత్తిలో దేశంలో అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. అయితే ఎల్‌నినో వంటి వాతావరణ సవాళ్లు, గత పదేళ్లలో పంటల సరళిలో వచ్చిన మార్పులను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ పరిశోధనల దిశను మార్చాల్సిన అవసరం ఉందన్నారు. పంటల మార్పిడి, పంటల వైవిధ్యాన్ని రైతుల్లో ప్రోత్సహించేలా పరిశోధనలకు కొత్త ప్రాధాన్యతలు కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలపై నూతన పరిశోధనలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు పరిశోధన, బోధనలోనూ ఆధునిక విధానాలను అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లకు ఉపకులపతి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ సీహెచ్. వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, విశాల భారతి :**

80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, వారి త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడంతో పాటు, వారు చూపిన దేశభక్తి, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు సాగుతూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజల సహకారంతో నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం దేశభక్తి నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుండాలి

- **వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం నాటికి రాజేంద్రనగర్ జోన్‌ను గ్రేటర్‌లోనే**
- **ముందంజలో నిలపాలి: జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, విశాల భారతి :** రాజేంద్రనగర్ ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, సిబ్బంది ముందుండి పనిచేయాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శనివారం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు, ఉన్నతాధికారులతో కలిసి జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి తమ బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వర్తించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే విధంగా అధికారులు చొరవ చూపాలని సూచించారు. వచ్చే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నాటికి రాజేంద్రనగర్ జోన్‌ను గ్రేటర్ హైదరాబాద్‌లోనే అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేలా ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం ఒక గొప్ప బాధ్యత అని అన్నారు. అధికారులు తమ విధులను అంకితభావంతో నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోతే ఆ ప్రభావం అధికారులపై పడుతుందని, అందువల్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు పాపయ్య, అరుణ కుమారి, షఫీ ఉల్లా, ఎస్ఈ నరేందర్ గౌడ్, ఈఈ వెంకట శేషయ్య, రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సౌమ్య రెడ్డితో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్‌నగర్ కాలనీ గ్రంథాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రాజేంద్రనగర్, విశాల భారతి :**

రాజేంద్రనగర్ అంబేద్కర్‌నగర్ కాలనీ గ్రంథాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పచ్చ శ్రీనివాసులు, పాఠకులు పచ్చ లక్ష్మి శ్రీనివాస్‌తో పాటు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు జాతీయ జెండాకు గౌరవం తెలుపుతూ దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా పచ్చ శ్రీనివాసులు మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, యువత విద్య, విజ్ఞానం, క్రమశిక్షణతో దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. దేశం పట్ల బాధ్యత, జాతీయ ఐక్యత, సేవాభావం ప్రతి పౌరుడిలో పెంపొందాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు దేశభక్తి, జాతీయ ఐక్యత, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారు. దేశభక్తి నినాదాలు, జాతీయ భావాలతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# నార్సింగి సర్కిల్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ**



**రాజేంద్రనగర్,విశాల భారతి:** నార్సింగి 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నార్సింగి సర్కిల్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గౌరవ డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, విధి నిర్వహణలో అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ ప్రజాప్రతినిధులతో పాటు నార్సింగి సర్కిల్ కార్యాలయానికి చెందిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు

# అవేర్ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**దేశభక్తి నినాదాలతో మార్మోగిన కళాశాల ప్రాంగణం**



**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** అవేర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, ఎంఎల్‌టీ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి భావాన్ని చాటుకున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనడంతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి కళాశాల ముఖ్య కార్యనిర్వహణ అధికారి సీతారామయ్య, అవేర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, ఎంఎల్‌టీ డైరెక్టర్ డా. ఇర్ఫాన్ అహ్మద్, అవేర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ పార్వతి, సీనియర్ అడ్మినిస్ట్రేటర్ ఆశిఫ్, జూనియర్ అడ్మినిస్ట్రేటర్ రవీన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వాతంత్ర్యం సాధించేందుకు మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. యువత దేశ భవిష్యత్తుకు దిక్సూచి వంటిదని, విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తిని అలవర్చుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దేశభక్తి నినాదాలు, జాతీయ స్ఫూర్తితో అవేర్ కళాశాల ప్రాంగణం మార్మోగింది.

# క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు

**యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి : గూడెపు జగన్ గౌడ్**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద అంబర్‌పేట డివిజన్ పసుమాములలో క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అబ్దుల్లాపూర్‌మెట్ మండల జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు గూడెపు జగన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గూడెపు జగన్ గౌడ్ మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని, వారి పోరాటాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ సమానంగా అందేలా యువత ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. క్రాంతి యువజన సంఘాన్ని త్వరలో నూతన కమిటీతో బలోపేతం చేసి, పసుమాముల ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చెవుల హరిశంకర్, పసుమాముల మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు జోర్క నరహరి, రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల సంఘం కార్యవర్గ సభ్యులు దర్శనం జంగయ్య, యువజన సంఘం సభ్యులు పిల్లికండ్ల జాను, గూడెపు సురేష్, సాయి కృష్ణ, ప్రజ్వల్ గౌడ్, ఉజ్వల్ గౌడ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# ఎంత ద్వేషిస్తే అంతగా ప్రేమిస్తా!

ఇటీవల జరిగిన బోనాల వేడుకలో కథానాయిక ఫరియా అబ్దుల్లా సందడి చేసింది. అమ్మవారికి బంగారు బోనం సమర్పించడంతో పాటు పోతరాజుతో కలిసి ఆమె హుషారుగా నృత్యాలు చేసింది. ఈ వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. మత విశ్వాసం వేరైనా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై ఆమెకున్న గౌరవం పట్ల సోషల్‌మీడియా వేదికగా ప్రశంసలు వెల్లువెత్తాయి. అదే సమయంలో కొందరు ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేస్తూ ట్రోలింగ్‌కు దిగారు. ఈ పరిణామాలపై స్పందిస్తూ శనివారం ఫరియాఅబ్దుల్లా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ వీడియోను పోస్ట్ చేసింది. తన తండ్రి సంజయ్ అబ్దుల్లా జన్మతః హిందువని, తర్వాత ఆయన ఇస్లాంలోకి మారారని చెప్పింది. 'నేను మతంలో ఎప్పుడూ మంచి విషయాలనే చూశాను. నన్ను ద్వేషించేవారు, నాకు మతవిశ్వాసాలు లేవని భావించేవారు ఏమనుకున్నా సరే..వారందరికి మంచి జరగాలని కోరుకుంటున్నా. నన్ను ఎంత ద్వేషించినా సరే మీకు అంత ప్రేమను పంచుతూనే ఉంటా. నేను చెట్లలో, రాళ్లలో, ప్రతీ జీవిలో దైవత్వాన్ని చూస్తాను. ఇవన్నీ మిమ్మల్ని దేవుడి ప్రేమకు దగ్గర చేయడానికి బదులు దూరం చేస్తున్నట్లయితే మీరు గొప్ప అనుభూతిని కోల్పోతున్నారని చెప్పడానికి బాధపడుతున్నా' అంటూ వీడియోలో భావోద్వేగాన్ని ఆపుకోలేక కన్నీటిపర్యంతమయింది ఫరియా అబ్దుల్లా.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.